సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 06, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# స్వర్ణ గిరిలో స్వామివారికి తిరు వీధి ఉత్సవ సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : భునగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

# కమనీయం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణం

**- లక్షల్లో విచ్చేసిన భక్తులు - ఓం నమశివాయ నామస్మరణలతో మారుమోగిన చెర్వుగట్టు క్షేత్రం**







***నల్గొండ జిల్లా బ్యూరో***

నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శైవ క్షేత్రాలలో ఎక్కడైనా మహా శివరాత్రి రోజు స్వామివారికి శివ కళ్యాణం జరుగుతుంది. కానీ ఇక్కడ మాత్రం రథసప్తమికి మాఘశుద్ధ గడియాల్లో కళ్యాణం జరగడం విశేషం. అందులో భాగంగానే ఈ రోజు తెల్లవారుజామున నాలుగు గంటలకు శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎలక్షన్ కోడ్ నందున ప్రభుత్వం తరుపున దేవాదాయ శాఖ ఉత్సవాల ప్రత్యేక అధికారి కృష్ణ పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలు మరియు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు స్వతహాగా స్వామివారికి సమర్పించారు. ఈ కల్యాణానికి ఆలయ అధికారుల ఆధ్వర్యంలో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కల్యాణాన్ని అర్చకుల పర్యవేక్షణ లో వేద మంత్రోచ్చారనల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వృషభ వాహనంపై ఆలయం పురవీధుల గుండా అశేష భక్త సంద్రం వీక్షిస్తుండగా ఊరేగింపుగా కళ్యాణ మండపంలో ఆసీనులుగా చేసి మాఘ శుద్ధ సప్తమి గడియాలో ఉదయం 4గంటలకు ప్రారంభించి 6గంటల వరకు స్వామి అమ్మవారులకు కళ్యణ తంతును పూర్తి చేశారు. వివిధ ప్రాంతాల నుండి లక్షల సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణన్ని కనులారా తిలకించారు. కల్యాణాన్ని ఎక్కడికక్కడ తిలకించడానికి విశ్రాంతి ప్రాంతాలలో భారీ ఎల్ఈడి స్క్రీన్స్ లను ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం భక్తులు స్వామిఅమ్మవారులకు వడి బియ్యం, తలంబ్రాలను సమర్పించడానికి కిలోమీటర్లు మేర భక్తులు బారులు తీరి క్రమ పద్ధతిలో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం హరిహర మహాదేవ శంభో శంకర అనే శివనామ స్మరణతో మార్మోగింది. ఈ కల్యాణానికి శివసత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేల సంఖ్యలో వచ్చిన శివసత్తులు స్వామి అమ్మవారులకు ప్రత్యేకంగా అలంకరించిన బుట్టలలో వడిబియ్యం, వస్త్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. కల్యాణంలో ఎలాంటి అవాంచనియ్య సంఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 1000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి నిరారంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు నిరంతరం మైక్స్ ద్వారా భక్తులకు సూచనలు చేశారు. స్థానిక రాజకీయ ప్రముఖులు, జిల్లా అధికారులు పెద్ద సంఖ్యలో కళ్యాణంలో పాలుగొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

## 3వ రోజు ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు

***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా బుధవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. హను మకొండ జిల్లా, ధర్మసాగర్ మండలానికి చెందిన బంకరాజు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామి నేషన్‌ను, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున మరో సెట్ నామినేషన్‌ను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు. నల్గొండకు చెందిన పన్నాల గోపాల్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని ఆమె పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అదనపు కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జే.శ్రీనివాస్ ఉన్నారు.




# బీసీ కులగలణన పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

## బీసీ కుల గణన సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***



తెలంగాణ శాసన సభ ప్రాంగణంలోని కమిటీ హాల్‌లో బిసి కుల గణన సబ్ కమిటీ చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ "దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి కుల గణన సర్వేను నిర్వహించిందన్నారు. అధికారులు తూతుమంత్రంగా కాకుండా ప్రామాణికంగా, పక్కాగా సర్వే నిర్వహించారని వివరించారు. తాను కూడా తన కుటుంబ వివరాలను తన సొంత గ్రామంలో అధికారులకు అందించినట్లు తెలిపారు. కావాలనే కొందరు ప్రతిపక్ష నేతలు అనుమానాలు, అపోహలు సృష్టించే విధముగా మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రజలు ఎవరు కూడా వారి మాటలను నమ్మవద్దని, అపోహ లకు గురికావాల్సిన అవసరం అసలే లేదన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అర్థం అయ్యే విధంగా గణాంకాలను వివరించాలని ఆయన సూచించారు. నిజమైన పేద వారికి సంక్షేమ పథకాలు అందాలి అంటే ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. ఉమ్మడి రాష్ట్రాల్లో ఉన్న మాదిరిగా ఏపిఎల్, బీపిఎల్ రేషన్ కార్డ్స్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# ఘనంగా స్వామివారికి శతఘటాభిషేకం





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల పురపాలక కేంద్రంలోని మార్కండేయ నగర్ నందుగల శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం 39వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి శతఘటాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృమూర్తులు, మహిళామూర్తులు బిందెలలో జలం నింపుకొని ఊరేగింపుగా వాయిద్య తాళాలతో గంగమ్మ తల్లిని స్వామివారిపై జలాభిషేకం చేశారు. శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహ, గోశిక భావనారుషి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ భద్రావతి దేవి భవన ఋషి స్వామి వారి కళ్యాణ అనంతరం లింగాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం,బడుగు సుజాత, సహాయ కార్యదర్శి వనం హరికృష్ణ, కోశాధికారి సుంచు రాజు, సాంస్కృతిక కార్యదర్శి గోశిక పూర్ణచందర్, కార్యవర్గ సభ్యులు రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్ధన్, నోముల శ్రీలత రఘునాథ్,ధర్మకర్తల మండలి సభ్యులు కందగట్ల బిక్షపతి, బడుగు మాణిక్యం, బడుగు లక్ష్మయ్య,చిక్క నరసింహ, గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, గోశిక నాగరాజు,గోశిక విఠలేశ్వర్, గుర్రం వెంకటేశం, గోశిక స్వామి, వనం ధనంజయ,గుర్రం పాండురంగ మహిళా భక్తులు తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ హౌస్ అరెస్టు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్‌లోని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డిని బుధవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సర్పంచ్‌లు అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు సంవత్సరంన్నర కాలం పూర్తయిన నిధులు విడుదల చేయకపోడంతో మాజీ సర్పంచ్‌లు అప్పులు తీర్చేమార్గం లేక పరువు కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వం బిల్లులను విడుదల చేయకుండా నిర్లక్ష్యదోరణితో వ్యవహారించడం సరియైన విధానంకాదన్నారు.వెంటనే పెండింగ్ బిల్లును విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి పేదలకు ఇవ్వాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని సీతారాంపురంలో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పార్టీ నాయకులతో కలసి పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తిచేసి పేదలకు ఇవ్వాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తా మన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మత ఘర్షణలు సృష్టించడంతో పాటు దేశ సమైక్యతకు, సమగ్రతకు భంగం వాటిల్లే పద్దతిలో వ్యవహ రిస్తుందనివిమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల ముందుకు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తంగెళ్ల వెంకటచంద్ర,బండి గోపి, మాడూరి నరసింహాచారి,తంగెళ్ల గోపరాజు, సైదమ్మ,పారుపల్లి శ్రీనివాస్, గ్రామస్తులు సైదులు, లక్ష్మమ్మ,వీరస్వామి పాల్గొన్నారు.



# డ్రగ్స్ సైబర్‌నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జిల్లా ఎస్‌పి సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ ఎస్‌ఐ ముత్తయ్య బుధవారం మండల పరిధిలోని లింగగిరి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం మత్తు మందులు,డ్రగ్స్,సైబర్‌నేరాలపై పోలీస్ కళా బృందంతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్‌ఐ ముత్తయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్‌నేరాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుమందులు,గుట్కాపై పటిష్ఠంగా పనిచేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఇంటర్నేట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల పట్ల మోసాలకు గురికావ ద్దన్నారు.బ్యాంకుఖాతా,ఏటిఎం,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని, మెస్‌జ్‌లలో బ్లూలింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.రోడ్డు నియమ నిబంధనలు పాటించాలన్నారు. అతివేగంగా ప్రయాణించవద్దని,వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు,ఏటిఎం పిన్‌నెంబర్లు సోషల్‌మీడియాలో బహిర్గతం చేయవద్దన్నారు. యువత చెడు వ్యసనాల భారినపడవద్దన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే తప్పకుండా పోలీస్‌వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసన్స్ లేకుండా వాహనాలు నడవద్దని, ట్రాఫిక్‌రూల్స్‌ను అతిక్రమించవద్దన్నారు.సామాజిక మాధ్యమాలకు బలమైన పాస్‌వర్డ్‌లనుపెట్టుకోవాలన్నారు.పోలీస్‌కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్,ఏఎస్‌ఐ రమేష్,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌రెడ్డి, కానిస్టేబుల్ జహీరుద్దీన్,హోంగార్డు గురవయ్య,పోలీస్ కళాబృందం ఇంచార్జి మల్లయ్య, గోపయ్య,గురులింగం,ఈశ్వరాచారి,కృష్ణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ అవేర్నెస్ అవగాహన సదస్సు

## సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కోట కరుణాకర్

**నల్గొండ జిల్లా బ్యూరో**

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మంత్రి, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రు యువ కేంద్రం నల్గొండ వారి ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ భవన్ నందు డ్రగ్ అవేర్నెస్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షీ టీం భరోసా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కోట కరుణాకర్ పాల్గొని యువతను ఉద్దేశించి గంజాయి వాడుతూ లేదా రవాణా చేసిన అట్టి వ్యక్తులకు సెక్షన్ 20(బి)(ఐ) 1985 ప్రకారంగా 10 సం "రాలు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి. కావున యూత్ చెడు దారి పడకుండా ఉండాలంటే కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలి అన్నారు. మీరు గంజాయి సేవించారా లేదా అని తెలుసుకునేందుకు ప్రభుత్వమే ప్రతి పోలీస్ స్టేషన్‌కు డ్రగ్ కిట్టు ఏర్పాటు చేసిందని ఆ కిట్టుతో పరీక్ష నిర్వహిస్తే 22 రకాలు డ్రగ్స్ బయటపడతాయని అన్నారు. ఎక్సైజ్ ఎస్‌ఐ విజయ్ కుమార్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూత్ కోఆర్డినేటర్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, నెహ్రు యువ కేంద్ర అధికారి ప్రవీణ్ సింగ్, పెరిక సంపత్ కుమార్, కొండ నాయక్, ప్రసాద్, బాబురావు, ఎన్సిసి 31 బెటాలియన్ క్యాడెట్స్, సోషల్ వెల్ఫేర్ కళాశాల యువతి యువకులు పాల్గొన్నారు.




# బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర బడ్జెట్



చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః కేంద్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌కు ధన్యవాదాలు తెలుపుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పత్తి విజయ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బిజెపి నాయకులు, కార్యర్తలు ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-2026 బడ్జెట్‌లో మధ్యతరగతి, ఉద్యోగస్తుల జీవితాలను మెరుగుపరిచే విధంగా రూ.12లక్షల వరకు పన్ను రాయితీని ప్రకటించడం మోడీ దేశప్రజలకు ఇచ్చిన బహుమతి అన్నారు.రైతుల కొరకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పరిమితి రూ.5లక్షలకు పెంచి 3 శాతం వడ్డీతో ఇవ్వడం జరుగుతుందని, పిఎం ధన్ ధాన్య యోజన ద్వారా 1.7 కోట్లకు పైగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగరాజు, బాల వెంకటేశ్వర్లు,పోకల వెంకటేశ్వర్లు,కొమ్ము రమేష్, మస్తాన్‌రెడ్డి, బండారు నాగరాజు,కొత్తూరు వెంకటేశ్వర్లు,కొణతం సత్యనారాయణరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, ఇంటి రవి,పార్ధనబోయిన విజయ్,కీత శ్రీను,నర్సింగ్ అంజయ్య, విజయభాస్కర్‌రెడ్డి, సోమ అంజయ్య, పోల్లా నర్సింహారావు,వెంకట నరసింహారావు,రామారావు పాల్గొన్నారు.

# కులగణన రిపోర్టు ఒక బూటకం




దామరచర్ల,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణన రిపోర్టు ఒక బూటకమని, ఈసర్వే రిపోర్టును వెంటనే రద్దు చేసి నూతన సర్వేను ప్రకటించాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన రిపోర్టు బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలకు అన్యాయం చేసి మోసం చేసేవిధంగా ఉందని విమర్శించారు.రాష్ట్రంలో 10 శాతం లేని అగ్రకులాల జనాభా ఉన్నదని అలాంటిది కులగణన రిపోర్టులో 16శాతం చూపించారన్నారు.60 శాతం పైగా ఉన్న బీసీ జనాభాను, 20 శాతంగా ఉన్న ఎస్సీ జనాభా, 10శాతం పైగా ఉన్న ఎస్టీ జనాభాను తక్కువగా చేసి చూపించి బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ప్రజలకు సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాలలో తీరని అన్యాయం చేయడానికి ఒక కుట్ర పూరితమైన రిపోర్టు ప్రభుత్వం ప్రకటించిందని ఆరోపించారు. కులగణన సర్వేలో బీసీలు అత్యధికంగా అన్యాయానికి గురవుతున్నారన్నారు.

# చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పర్చాలని,బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో రెండు కోట్లు కోరినప్పటికి కేంద్రం పెడచెవిన పెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధంగా 56శాతంగా ముస్లింలతో కూడిన బీసీల జనాభా ఉన్నదని, అదే జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 56 శాతం రిజర్వేషన్ కల్పించిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని,బడ్జెట్‌లో కూడా నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించాలన్నారు.బీసీ అట్రాసీటి చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కంబాల శ్రీనివాస్,జడ శ్రీనివాస్, కందుల వెంక టేశ్వర్లు,దొంతగాని సత్యనారాయణ,గోపన బోయిన వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్,జక్కుల అంజయ్య, కర్నే శ్రీనివాస్,జక్కుల రమణ పాల్గొన్నారు.



# సైట్‌టీబీ ఇంజక్షన్‌తో క్షయనిర్ధారణ మరింత వేగం

### – డిఎంహెచ్‌వో కోటాచలం



హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః సైట్‌టీబీ ఇంజక్షన్‌తో క్షయవ్యాధి నిర్ధారణలో మరింత వేగం పుంజుకోనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. బుధవారం లింగగిరి పిహెచ్‌సి పరిధిలో ఉన్న మండలంలోని బూరుగడ్డ గ్రామంలో నిశ్చయ్ సివిర్ క్యాంపు నందు జిల్లాలో తొలిసారి సైట్‌టిబి ఇంజక్షన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధికి కారణమయ్యే బ్యాక్టరీయా వ్యక్తులను గుర్తించడంలో మరింత ఉపయోగకారిగా సైట్‌టీబీ ఇంజక్షన్ ఉంటుందని ఆయన అన్నారు.జిల్లాలో టీ బీ నిర్ధారణకు కళ్ల పరీక్ష, ఎక్స్‌రే ద్వారానే కాక సైట్ టీబీ ఇంజక్షన్ ద్వారా రోగి యొక్క సంబంధిత వ్యక్తులకు వ్యాధి సోకిందా లేదా అనే విషయాన్ని త్వరగా తెలుసుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి నాజియా తబుస్సం,డిప్యూటి డిఎంహెచ్‌వో జయమనోరి,పల్మనాలజిస్ట్ డాక్టర్ పాపిరెడ్డి, వైద్యాధికారులు వేణుగోపాల్‌నాయక్, పుష్పలత, సిహెచ్ పద్మ,మనోహరరాణి,ప్రసాద్,మాధవ్,వైద్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ,మమత,శ్రీనివాస్, రమేష్,ఝాన్సీరాణి పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా చదవడం ద్వారానే మంచి మార్కులు



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : పరీక్షల సమయంలో ప్రణాళికబద్ధంగా చదవడం ద్వారానే పదవ తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధించవచ్చని ఇన్ మైండ్ పవర్ మోటివేషనల్ స్పీకర్ టి.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మోర్తాల నాగిరెడ్డి, ఆర్.నాగిరెడ్డి,గంజి హనుమంత రావు,పల్లా శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు 10 తరగతి పరీక్షలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయపడకూదని, ప్రణాళికబద్ధంగా పరీక్షలకు ప్రిపరేషన్ కావాలన్నారు. ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా చదువుపై దృష్టి సారించి పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. మండలంలోని ప్రతి పాఠశాల నుండి ముగ్గురు మెరిట్ విద్యార్థులకు మెడల్స్, పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటిరియల్‌ను అందచేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ అంతిరెడ్డి, ఎంపిడివో భూపాల్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాసరావు, గాయత్రి కళాశాల జోనల్ ఇంచార్జి రామినేని ప్రసాద్,సీతా మెమోరియల్ స్కూల్ వెంకటేశ్వర రావు,అధ్యాపకులు,పాషా,మైబెల్లి పాల్గొన్నారు.

# బీసీ కులగణన సర్వే బూటకపు సర్వే

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన సర్వే రిపోర్టు పూర్తిగా బూటకపు సర్వేగా అభివర్ణిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం, బిజెపి జిల్లా నాయకులు జనిగల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో గత 2014 లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 51 శాతం ఉన్న బీసీల సంఖ్యను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వే 46 శాతానికి కుదించడం దుర్మార్గమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అగ్రకులాల సంఖ్యను రెట్టింపు చేసి బీసీ,ఎస్సీ, ఎస్టీలా సంఖ్యను గణనీయంగా తగ్గించి చూపడం హేయమైన చర్య అన్నారు. తెలంగాణలో సమగ్రంగా చేయని సర్వే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సర్వే చేస్తామంటే నమ్మడం ఎలాఅని ప్రశ్నిస్తున్నాన్నారు. అగ్రకులాల సంఖ్యను అధికంగా చూయించి రిజర్వేషన్లు బీసీలకు రాకుండా చేసే కుట్ర దాగివుందని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రస్తుతం నడస్తున్నదని ప్రజాపాలన కాదని అగ్రకులాల పాలనని విమర్శించారు. రీ సర్వే చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నక్సలైట్ అనడాన్ని ఖండించిన కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ప్రధాని మోడీ రోజురోజుకు రాహుల్‌గాంధీని చేపి భయపడుతున్నారని పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీని అర్బన్ నక్సలైట్ అనడాన్ని ఖండిస్తూ బుధవారం మండలంలోని వెలిదండ గ్రామంలో కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల నియోజకవర్గ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే దేశ సరిహద్దుల్లో ఉండాల్సిన సైన్యాన్ని అడవులలో దింపి అమాయక గిరిజనులను, మావోస్టులను ఊచకోత కోస్తున్నదని, 2026 కల్లా నక్సలైట్‌లను ఏరివేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా ప్రకటిస్తున్నాడని,ఎర్రజెండా సిద్ధాంతం విదేశీ సిద్ధాంతమని మన దేశానికి పనికిరాదని ప్రకటలు గుప్పిస్తున్నాడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీని, కమ్యూనిస్టు పార్టీలని ఏరివేతే లక్ష్యంగా మతోన్మాద బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు.రాహుల్‌గాంధీని అర్బన్ నక్సలైట్ పేరుతో రాజకీయంగా అంతమొందిం చాలని కుట్రలు చేస్తున్నారని,దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పౌరహక్కుల నేత రామారావు, సిపిఎం నాయకులు యానాల యానాల సోమయ్య, టిపిటిఎఫ్ నాయకులు సీతారామయ్య, ఆదూరి కోటయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చనగాని సాంబయ్య, ములకపల్లి కాశయ్య, వీసాల వెంకటేశ్వర్లు,గుండు ఎల్లయ్య,వెంకట నరసింహా రావు, రామయ్య, వెంకన్న, జగన్, తిరపయ్య, వీర ప్రసాద్,రాజు, రామారావు, సైదులు,వెంకన్న పాల్గొన్నారు.

# బునాదిగాని కాల్వ ఆయకట్టు రైతులను ఆదుకోవాలి

### భువనగిరి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః బునాదిగాని కాల్వలో పేరుకపోయిన గుర్రపుడెక్క ఆకులను తొలగించి బునాదిగాని కాల్వ ఆయకట్టు రైతులకు నీరు అందించాలని భువనగిరి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని బునాదిగాని కాల్వను పరిశీంచి మాట్లాడారు.మండల వ్యాప్తంగా బునాదిగాని కాల్వ ద్వారా వరి పంటలు పండించేవారే ఎక్కువగా ఉన్నారని,భూగర్భ జలాలు అడుగంటి రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని పంటలకు నీళ్లు లేక నిలువునా ఎండిపోతున్నాయని రైతులు తల్లడిల్లుతున్నారని తెలిపారు. మగ్దుంపల్లి, గొల్లగూడెం గ్రామంలో గల చిన్నేటి వాగు ఎండిపోవడంతో దాదాపు 150 ఎకరాలకు పైగా పంట ఎండిపోవడానికి చివరి దశలో ఉందని అన్నారు. ఇప్పటికైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి బునాదిగాని కాల్వపై దృష్టి సారించి గుర్రపుడెక్క ఆకులను కాల్వ మరమ్మతులను చేపట్టి రైతులకు నీరు అందించాలని కోరారు.

### వేయి గొంతుల - లక్ష డప్పులు

# కార్యక్రమానికి మద్దతుగా దండోరాలు అందజేత

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు లక్ష డప్పులు భారీ ప్రదర్శన మద్దతుగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ ఎమ్మార్పీఎస్ నాయకులకు దండోరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. మందకృష్ణ మాదిగ నిర్వహిస్తున్న వేయి గొంతులు లక్ష డప్పులు బి ఆర్ ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ యూత్ పార్టీ అధ్యక్షులు తూర్పునూరు నరసింహ గౌడ్,మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ముప్పిడి శ్రీనివాస్, మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు నలపరాజు రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తూర్పునూరి మల్లేష్,ఆరుట్ల లింగస్వామి, సురేష్, కానుగు,సంగిశెట్టి శివ, మండల నాయకులు ఎస్సి సెల్ మండల అధ్యక్షులు యాదయ్య, బొడ్డు పరమేష్,దోర్నాల నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని.

సూర్య



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల నివారణ పై అవగాహన



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 10వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం పై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ ఆశ్రిత రెడ్డి మాట్లాడుతూ 1నుండి 19 సంత్సరాల పిల్లలలో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కోంకి పురుగులు, ఏలిక పాముల నివారణ కోరకు 1నుండి 2సంత్సరాల పిల్లలకు సగం మాత్ర, 2నుండి 19సంత్సరాల పిల్లలకు ఒక అల్బెండ జోల్ 400mg మాత్రలు ఉపయోగించాలని, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.వ్యక్తీ గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ కులగణన బూటకపు సర్వే

## బిసి యువజన సంఘం

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగణన సర్వే రిపోర్టు పూర్తిగా బూటకపు సర్వే అని బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ విమర్శించారు. బుదవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 2014 సమగ్ర కుటుంబ సర్వేలో 51 శాతంగా ఉన్న బీసీల సంఖ్యను కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వే ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వేలో 46 శాతానికి కుదించడం దుర్మార్గమైన చర్య అన్నారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సరిగా చేయని సమగ్ర కుటుంబ సర్వే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సర్వే చేస్తా అంటే నమ్మడం ఎలా అని ప్రశ్నించారు. మొత్తం బీసీల సంఖ్య గత పది సంవత్సరాల నుండి పెరగాలి కాని తగ్గుతుందా అని అన్నారు. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున సర్వే సరిగా చేయలేదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్వే రిపోర్ట్ కాపీలని రాష్ట్రవ్యాప్తంగా తగలబెడతామని తక్షణమే తిరిగి హైదరాబాద్ తో సహా రీసర్వే చేసి అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేసి చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్‌లు 42శాతం అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమం వాయిదా

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డబ్బులు వేయి గొంతుల కార్యక్రమం వాయిదా పడినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష డబులు వేయి గొంతులు సంస్కృతిక ప్రదర్శనకు అనుమతిని నిరాకరణ శోచనీయం ప్రభుత్వం సీఎం ఉద్దేశపూర్వకంగా అనుమతి నిరాకరణ. ప్రభుత్వంతో ఘర్షణ కోరుకోవడం లేదని ప్రదర్శన వాయిదా వేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మరలా కార్యక్రమం ఎప్పుడు అనేది త్వరలోనే మందకృష్ణ మాదిగ ప్రకటిస్తారన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక మానసిక ప్రశాంతత

## గట్టుప్పల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రావుల రమేష్




మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని గట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర స్వామి 47వ జాతర రథోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీ మార్కండేయ స్వామి ఆశీస్సులతో మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచకట్ల సంపత్, సోషల్ మీడియా అసెంబ్లీ కో ఆర్డినేటర్ టేకుమట్ల నగేష్, గట్టుప్పల్ మండలం బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భీమగాని మల్లేష్, మాజీ సేవాదళ్ అధ్యక్షుడు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం మొసంగి గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం గోలి వెంకటేశ్వర్లు లలిత దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు గిరి పంతులు ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణాన్ని మొసంగి పలు గ్రామ ప్రజలు భక్తులు కళ్యాణాన్ని తిలకించి పులకించిపోయి శివ నామస్మరణతో గుడి ప్రాంగణం దద్దరిల్లిపోయేలా శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామిని వేడుకున్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణంలో పాల్గొన్న దంపతులు అత్యం ఆంజనేయులు అన్నపూర్ణ, చింతల ఉమా మహేష్ విజయలక్ష్మి, కమ్మంపార్టీ నరసింహ నాగలక్ష్మి, గోలి శివకుమార్ గోలి మల్లికార్జున్ గోలి శివ, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలను మానుకోవాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పై కొంతమంది వ్యక్తులు తమ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకుడు కూరెళ్ల ఉప్పలయ్య,అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాంతాల అభివృద్ధి, శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్ పై కొంతమంది వ్యక్తులు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తూ, ఎమ్మెల్యేను బదనం చేయటానికి ప్రయత్నిస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం 1300 కోట్లను తీసుకొచ్చి అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్లో హై స్కూల్‌లో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి త్రో బాల్ పోటీలో చక్కటి క్రీడా నైపుణ్యాన్ని కనబరిచిన సేక్రెడ్ హార్ట్ హై స్కూల్‌కు చెందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ మారినేని తానయ్య బుధవారం తెలిపారు. సబ్ జూనియర్ బాలికల విభాగములో టి.ప్రియాంక, పి.మేరీవర్షిత, ఎస్.అభిగేయిల్, జి.వర్షిణి, బాలుర విభాగములో డి.గౌతమ్, ఇ.వాసు, కె.హర్షవర్ధన్, ఓ శివస్వామి ఎంపికైనట్లు తెలిపారు. ఉత్తమ క్రీడాకారులుగా ప్రియాంక, మేరీవర్షిత, గౌతమ్‌లు ఎంపికయ్యారని పాఠశాల పిఈటి మోత్కూర్ యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ తానయ్యతో పాటు, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఝాన్సీ, పిఈటీలు యాదయ్య, ఎండి చాంద్ పాషా, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : దాతలు సహృదయంతో ఇచ్చే సహాయ, సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పొడిచేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు బ్రదర్స్ సౌజన్యంతో స్టడీ మెటీరియల్‌ను అందచేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో దాత డాక్టర్ పేలపూడి పిచ్చయ్య చౌదరి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, ఉపాధ్యాయులు లింగస్వామి, లక్ష్మారెడ్డి, సతీష్, ఉషారాణి, కళ్యాణి, ఉమాదేవి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్, అధికారులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా జరుగుతున్నాయని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన నిధులతో చేస్తున్న రోడ్డు పనుల్లో ప్రమాద సూచికలు లేకుండా, ఆగమేఘాలపై నిబంధనలు పాటించకుండా, నాణ్యతప్రమాణాలు పట్టించుకోకుండా ప్రజా ధనాన్ని దుర్వినియోగపరుస్తున్నారని ఆరోపించారు. ప్రత్యక్షంగా కాంట్రాక్టర్‌కు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు చెందేలా పారదర్శకంగా ఎంపిక చేయాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జివీరారెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు అయ్యేలా పక్కా పర్యవేక్షణ చేపట్టాలని, జిల్లా రెవెన్యూ వాదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు గ్రామాలలో స్వీకరించిన ఎల్-1, ఎల్-2, ఎల్-3 దరఖాస్తులను పక్కాగా పర్యవేక్షణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణపై రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ప్రభుత్వ మార్గ దర్శకాలను హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓలకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు.ఎల్-1నివేదికలో సొంత ఇంటి స్థలం ఉన్న అర్హులైన లబ్దిదారుల పేర్లు నమోదు చేయాలని, ఎల్-2 నివేదికలో ఇంటి స్థలం లేనివారి లబ్దిదారుల పేర్లు తీసుకోవాలన్నారు. అర్హులు కాని వారు ఎల్-3 నివేదికలో నమోదు చేయాలన్నారు. మండలానికి ఒక గ్రామం చొప్పున సేకరించి లబ్దిదారులలో అర్హులైన వారి పేర్లు ఎల్-3లో ఉంటే ఎల్-1లోకి తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నివేదిక రూపొందించి అందించాలన్నారు. అనర్హులకు మంజూరు జరిగితే భాద్యులు అవుతారన్నారు. గతంలో మంజూరైన ఇండ్లు పక్కాగా నిర్మించుకునేందుకు, మరమ్మతులు చేపట్టేందుకు, అదనంగా పెంచుకునేందుకు, ఇంటిపై మరో ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వరాదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేత కార్మికులతో పాటు అనుబంధ కార్మికులకు కూడా వర్తింపచేయాలి



భువనగిరి, మేజర్‌న్యూస్ : తిప్ట పండు పథకాన్ని నేత కార్మికులతో పాటు అనుబంధ కార్మికులకు కూడా వర్తింప చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తూరి బిక్షపతి, జల్ది రాములు అన్నారు. గతంలో నేత కార్మికులతో పాటు అనుబంధ కార్మికులకు కూడా వర్తింప చేసిన విధంగా అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సూపర్ ఇంటెండెంట్ శ్రీనివాస రెడ్డికి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెమొరాండం అందజేశారు. జియో ట్యాగింగ్ ఉన్న చేనేత కార్మికులకు త్రిప్ట పండు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకంతో మగ్గం నేసే నేత కార్మికునికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. అనుబంధ కార్మికులు రంగులు అద్దె కార్మికులు, నూలు వడికే కార్మికుల కూడా త్రిప్ట పండు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ నేత, కార్మికులు ఎలగందుల ప్రభాకర్, పొట్ట బత్తిని లక్ష్మణ్, మార్గం రాజు పాల్గొన్నారు.

## ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల కేంద్రమైన ప్రధాన రహదారి అబ్బిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ ఆధ్వర్యంలో ఎస్ఐ చలిగంటి నరేష్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కీసర నాగయ్య,దేవరం సైదిరెడ్డి, గోపతి వీరయ్య, ఎర్రగుంట్ల మదార్,కడప పెంటయ్య,సంద్ర వీరయ్య పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో పలు కుటుంబాలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన గోనె రాములు, తొలిచుక్క కుమారస్వామి కుటుంబాలను పరామర్శించి శివరాత్రి రామచంద్రం కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, ధర్మారం యాదయ్య, నాయకులు కొండ్రముత్యాలు, భాస్కర్ నాయక్, మోతీరామ్, గోనె జహంగీర్, ఓర్సు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వంట పాత్రల బహుకరణ



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం చల్లూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాన్న భోజన పథకానికి సరైన వంట పాత్రలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని, గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు పెంట రామకృష్ణ వారి తండ్రి యాదగిరి జ్ఞాపకార్థం విద్యార్థులకు సరిపోయే విధంగా వంట పాత్రలు పాఠశాలకు అందజేశారు. వంట పాత్రలు బహుకరించిన రామకృష్ణకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ, ఉపాధ్యాయులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, పెంట సత్యం, మాజీ ఉప సర్పంచ్ మాటూరి వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గంగు రామచంద్రారెడ్డి,పెంట దశరథ హేయ్ తమ్ముడు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య అధికారికి సన్మానం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పనికి ప్రతిరూపం సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు ఉద్యోగ విరమణను పురస్కరించుకొని విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో అభినందన సన్మానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సమావేశానికి గట్టు సుధాకర్ అధ్యక్షతన వహించారు. సంఘ వ్యవస్థాపకులు నలపరాజు లింగయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కొరకు అంకితభావంతో ఆరోగ్య సేవలు అందించిన వారిని ప్రజలు సమాజం విస్మరించదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మైలారం రాజు,గంగాపురం సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు నిమ్మల యాదగిరి, కైరం కొండ లక్ష్మణ్, మెగావత్ పరమేష్,గట్టు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అనుబంధ ఆహారాన్ని అందించాలి

### సిడిపిఓ సక్కుబాయి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : చిన్నారులకు అనుబంధ ఆహారాన్ని అందించాలని సిడిపిఓ సక్కుబాయి అన్నారు. బుధవారం ఆమె తమ్మడపల్లి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమానికి హాజరయ్యారు. ఐదుగురు చిన్నారులకు పురోహితులు చేత సాంప్రదాయ ప్రకారం అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సిడిపిఓ సక్కుబాయి మాట్లాడుతూ 3 సంవత్సరములు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తల్లులను కోరారు. గర్భిణీ స్త్రీలు పోషకాహార పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆకుకూరలు, మిల్లెట్స్, చిరుధాన్యాలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. చిన్నారులకు మంచి పోషక విలువలు గల ఆహారాన్ని తినిపించాలని తల్లులకు ఆమె సూచించారు. బాల్య వయసు నుండే పిల్లలను సెల్ ఫోన్‌కు దూరంగా ఉంచాలని సృజనాత్మక కలిగిన బొమ్మలతో చిన్నారులను ఆడించాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు విడుదల చేసే రేడియేషన్ ప్రభావంతో చిన్నారులకు భవిష్యత్తులో మానసిక అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉందని వాటికి దూరంగా ఉంచాలని ఈ సందర్భంగా తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యశోద, స్కూలు హెచ్ఎం ఉమా శంకర్ రావు, పంచాయతీ కార్యదర్శి అనూష, అంగన్వాడి టీచర్ సాలమ్మ, ఆశ అంగన్వాడి హెల్పర్ చిన్నారుల, చిన్నారుల తల్లిదండ్రులు హాజరైనారు.

## ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి



భువనగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్ -నల్గొండ -ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి బుధవారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం కృషి చేశామని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.విద్యారంగములో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, గురుకుల,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సమ్మెకాలం వేతనం ఇవ్వాలని, కనీస స్కేల్ ను అమలు చేయాలనీ, వారి సర్వీస్ ను రెగ్యులర్ చేయాలనీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, మోడల్ స్కూల్ రాష్ట్ర ప్రధాన బాధ్యులు సిలవేరు మహేష్, జిల్లా కార్యదర్శిలు జి వి రమణా రావు, జి. బాలయ్య, పి సుదర్శన్ రెడ్డి,సంగు వనిత, కె.వెంకన్న, ఐ. సంజీవ రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, కె. గోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీలు గంగలో కలిపారు, పూటకో మాటతో ప్రజలను మోసం చేస్తున్నారు : కర్నాటి రమేష్ గౌడ్



యాచారం, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 5): ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఏ ఒక్క గ్యారెంటీ సక్రమంగా అమలు చేయకపోవడంతో ప్రజలు కోపోద్రేకులవుతున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాలతో యాచారం మండలంలోని సాయి శరణం గార్డెన్ లో టిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ మాట్లాడుతూ... గతం లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచి రెడ్డి కిషన్ రెడ్డి హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయని, ప్రజా అవసరాలు తీర్చే నాయకులు కరువయ్యారని అన్నారు. నిత్యం ఏదో ఒక అభివృద్ధి పనిలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం నడుము బిగించేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వారు చేసిన వాగ్దానాలను కూడా నిలుపుకోలేకపోతున్నారని, ఆరు గ్యారంటీలు అందరికీ అందని ద్రాక్షగా మిగిలిపోయాయని, అర్హులకు ఏ పథకం అమలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఈనెల 9వ తేదీన యాచారంలోని సాయి శరణం గార్డెన్ లో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు, ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, టిఆర్ఎస్ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరవుతారని, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాచ్య భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి యాదయ్య, శంకర్ నాయక్, మండల పార్టీ సీనియర్ టిఆర్ఎస్ నాయకులు లిక్కి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు సత్యపాల్, హబీబ్, జగదీష్, నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు ఖాజు మహమ్మద్, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మండలి గోపాల్, టిఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్, సాయికుమార్, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# డప్పులతో మారుమోగిన మండల చౌరస్తా

- 30 సంవత్సరాల పోరాట ఫలితం ఫలించింది
- ఎస్సీ వర్గీకరణ బిల్లుఆమోదించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు మండల ఎంఆర్పిఎస్ నాయకులు
- మాకు రావలసిన పూర్తి వాటా వచ్చేంతవరకు పోరాటమాగదు
- మహేందర్ మాదిగ శంకర్రావు మాదిగ మద్దిలేటి మాదిగ





మొయినాబాద్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 5 ) గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కొరకు తెలంగాణ రాష్ట్రంలో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో అలుపెరుగని పోరాటము చేసిన ఎమ్మార్పీఎస్ ఎట్టకేలకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుతో పాటు దేశ ప్రధాని మోడీని రాష్ట్ర ముఖ్యమంత్రిని కదిలించ గలిగామని మొయినాబాద్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మహేందర్ మాదిగ శంకర్రావు మాదిగ మద్దిలేటి మాదిగ అన్నారు గత నెల రోజుల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు కు అనుకూలంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తెలిపారు కానీ ఎస్సీ వర్గీకరణ చేయొద్దని రాష్ట్రంలో మాలలు పెడుతున్న మెలికలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో ఏకసభ్య కమిటీ వేశారు దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ చేయొచ్చు తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు చేస్తున్న పోరాటం న్యాయపరమైందని తీర్పు ఇచ్చినా కూడా కమిటీ వేయడం సరైనది కాదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ లక్ష డబ్బులు వేల గొంతుకల హైదరాబాద్ ఫిబ్రవరి 7వ తారీకు ఉంటుందని ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని ప్రతి గ్రామంలోని మాదిగ లో ఏకమై డప్పులతో ర్యాలీ తీయాలని నిర్వహించారు అయితే ఫిబ్రవరి 4వ తేదీన రాష్ట్ర శాసనసభ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడంతో బుధవారం సాయంత్రం మొయినాబాద్ మండల చౌరస్తాలో రాష్ట్ర శాసనసభ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు మండలంలోని మాదిగలంతా పెద్ద ఎత్తున డప్పు దరువులతో మండల కూడలిని మార్మోగించారు ఎన్నో ఏళ్ళ పోరాట ఫలితం ఫలించింది అని మాదిగ నాయకులు మాదిగ సోదరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుకొని ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలను నిండా ముంచిన కేంద్ర బడ్జెట్

- కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా 10న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05) : కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాచం కృష్ణమూర్తి భవన్‌లో మండల కార్యదర్శి రావుల జంగయ్య అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమాన్ని విస్మరించిందని ఆయన విమర్శించారు. పేద ప్రజలకు ఉపయోగకరంగా లేదని, బడా కార్పోరేట్‌లకు అనుకూలంగా ఉందని చెప్పారు. పేదల ఆహార భద్రత కోసం కూడా తగిన నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. పేదలకు వ్యతిరేకంగా ప్రవేశ పెట్టి బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 10న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు పేద ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, కూలీలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మమత, మార బుగ్గ రాములు, ఆర్ స్వామి, మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, పులగల గోపాల్, డాక్టర్ కొండిగారి బుచ్చయ్య, ఆవుల యాదయ్య, యాట జగన్, పగడాల విజయ, నూకం రవి, నాయకులు కుకుడాల పాపిరెడ్డి, అశోక్ కుమార్, వెంకటేష్, బెల్లి పాండు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : గండిపేట్ మండల పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ మణికొండ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని బుధవారం నియమించారు. ఈ కమిటీ నూతన అధ్యక్షుడు డప్పు కల్యాణ్ మాదిగ, అధికార ప్రతినిధి డప్పు అభిలాష మాదిగ, ఉపాధ్యక్షులు డప్పు అరుణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జొన్నాడ సందీప్ మాదిగ, కార్యదర్శి మాదాసు లింగం మాదిగ, కోశాధికారి పల్లెవేల వేణు మాదిగ, ప్రచార కార్యదర్శి అనారాల కార్తీక్ మాదిగ, కార్యవర్గ సభ్యులు యాదవల్లి రాము మాదిగ, నర్సింహ్మా తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం పుట్ల గారి గణేష్ మాదిగ మాట్లాడుతూ.. వేల గొంతల లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు డప్పు నర్సింహ్మా మాదిగ, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడి వద్ద వెంకటేష్ అనే వ్యక్తి ఆత్మహత్య





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మీర్పేట్ ఓల్డ్ విలేజి లో బుధవారం ఉదయం 11 గంటలకు ముక్కర్ల వెంకటేష్ (50) సర్వోదయ నగర్ కాలనీలో సాయిబాబా గుడి దగ్గర మీర్పేట్ మంత్రాల చెరువు కట్టపై ఉన్న చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు మేరకు మీర్పేట్ పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. ముక్కేర్ల వెంకటేష్ (50)తండ్రి జంగయ్య అనబడే అతనికి వివాహమై ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. మృతుడు ప్లంబర్గా పనిచేస్తూ ఉంటాడని మృతుడు కొంత కాలంగా మధ్యానికి బానిసై సుమారు నెలరోజుల నుండి ఒంటరిగా మంత్రాల చెరువు కట్ట పైన టాయిలెట్స్ వద్ద మృతుడు (వెంకటేష్)ఉంటున్నాడని మృతుని భార్య వాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పలు విధాలుగా దర్యాప్తు చేస్తున్నామని మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు తెలిపారు. మృతిదేవాని పోస్టుమార్టంకు తరలించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్టగళ్ళ భాస్కర్ భార్య పుట్టగళ్ళ తిరుమలకు నివాళి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్టగళ్ళ భాస్కర్ భార్య పుట్టగళ్ళ తిరుమల అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందిన విషయం తెలుసుకొని మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి పలువురు కార్యకర్తలు నాయకులు తో కలిసి పుట్టగొళ్ళ తిరుమల పార్థివ దేవానికి నివాళులర్పించారు. పుట్టగోళ్ళ భాస్కర్ ను కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. మనోధైర్యాన్ని కోల్పోదని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, ఐలమ్మని లక్ష్మి, నర్సమ్మ, దిండు శ్రీనివాస్ గౌడ్, జెల్లా రమేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం సహకరించడం హర్షణీయం - కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : ఎస్సీల ఉపకులాల వర్గీకరణ, సమగ్ర కుల గణనకు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా, గండిపేట్ మండల, రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని, బండ్లగూడ జాగీర్ బైరాగిగూడలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీఎస్ కుమార్ క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ ఉపకులాలు, బీసీ సమగ్ర కులగణన, అసెంబ్లీలో ప్రవేశపెట్టడం, దేశంలో మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అంటూ హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శాశ్వత పరిష్కారం తీసుకున్న విధంగా సీఎం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని అందుకు ప్రతి దళితుడు రేవంత్‌రెడ్డికి రుణపడి ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు, రాజకీయంగా రిజర్వేషన్లు ప్రతి ఒక్కరికీ వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్, కొరివి గణేష్, భోగాల శ్రీకాంత్, దస్తప్ప, శ్రీనివాస్, ప్రసాద్, దళిత సంఘాల నాయకులు, బైరాగిగూడ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణకు అండగా ఉండాలి

**– వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బక్కని సాయి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : మందకృష్ణ మాదిగకు మాదిగ సోదరులందరూ అండగా ఉండాలని వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బక్కని సాయి అన్నారు. ఏళ్ల తరబడి చేసిన పోరాటానికి ప్రభుత్వాలు కదిలాయని గుర్తు చేశారు. అలాంటి మహానీయుడికి మాదిగ సోదరులందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగా రాజేంద్రనగర్ మాదిగ సోదరులందరూ భారీ ఎత్తున పాల్గొని డప్పులతో సత్తా చాటాలన్నారు.

# కెనరా బ్యాంక్ సహకారంతో మహిళా సమాఖ్యకు ప్రొజెక్టర్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 05): కెనరా బ్యాంక్ సహకారంతో కందుకూరు మండల సమాఖ్యకు సీఎస్ఆర్ నిధులతో 76 వేల 500 విలువగల ప్రొజెక్టర్‌ను అందించారు. బుధవారం మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అక్షయ మూర్తి అందించారు. ఎన్‌హెచ్‌సీ నుండి బుద్ధిమాంద్యం గల వారికి కిట్స్‌ను పీడీ మేడం అందించారు. ఈసందర్భంగా డీఆర్‌డివో డీపీఎం బాల్‌రాజ్ మాట్లాడుతూ... గ్రామ సంఘాలు బలోపేతం కావాలని, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని, బ్యాంక్ లింకేజీ,సీఐఎఫ్, పీఎంఫ్‌ఎంఈలపై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాధకృష్ణ, ఎపీఎం కవిత, సీసీలు గణేష్, మైసయ్య, రాజబాబు, మాధవి,ప్రభాకర్, యాదయ్య,శ్రీహరి,శ్రీలత,రేణుక, ధనలక్ష్మి,హైమావతి,రాజేశ్వరీ, మల్లేష్, అధ్యక్షురాలు కుంచం కవిత,వివిధ గ్రామసంఘాల ఏబీలు,వీవోలు పాల్గొన్నారు.




# అక్రమ అరెస్టులు సరికాదు

**★ చిత్తాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్**



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 05) : మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు సరికాదని చిత్తాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చలో అసెంబ్లీకి బయలుదేరుతున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లపై కక్ష సాదింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. మంచాల మండలంలో దాదాపు రూ. 3కోట్లు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సొంత నిధుల వెచ్చించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులు అందక రాష్ట్రంలోని 12,769 మంది మాజీ సర్పంచ్‌లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు జగన్ రెడ్డి, బాల్‌రాజ్, రఘు ఉన్నారు.

# సామాన్యవర్గాల అభ్యున్నతే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

**– బిజెపి మండలాధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి**



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05): ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం సామాన్యవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నట్లు భారతీయ జనతాపార్టీ నందిగామ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి అన్నారు. ఇటీవల కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో అధిక నిధులు పేద, మధ్యతరగతివర్గాల సంక్షేమానికి కేటాయించడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో సామాన్యుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం పట్ల బుధవారం నందిగామ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు అరవింద్‌చారి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోది చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ 2025-26లో పేదలు, అణగారిన వర్గాలు, రైతులు, మహిళలు, యువకులు అందరికీ ఎంతో మేలు చేసే విధంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. ముఖ్యంగా వార్షిక ఆదాయపు పన్ను 12 లక్షలకు పెంచడం ద్వారా వేతన జీవులకు భారీ ఊరట కలిగిందని అన్నారు. ప్లాట్ ఫామ్ వర్కర్స్ కి ఉచిత బీమా సదుపాయం కల్పించడం ద్వారా మధ్యతరగతి కుటుం బాలకు ఆర్థిక చేయూతనిస్తుందన్నారు. భారత ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ బడ్జెట్లో 1.45 కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసం అనేక సంస్కరణలు తీసుకురానుందని అరవింద్‌చారి, అశోక్‌గౌడ్‌లు వివరించారు. కిసాన్ క్రెడిట్ కార్డు లిమిట్ 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచిందని, వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉన్న 100 జిల్లాలలో దిగుబడి పెంచే విధంగా ప్రధానమంత్రి ధన-ధాన్ కృషి యోజన పథకం కోసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడం శుభ పరిణామన్నారు. అధిక దిగుబడి నిచ్చే చీడపీడలను తట్టుకునే కొత్త వంగడాలను అభివృద్ధి చేసేందుకు జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ప్రధానమంత్రి ప్రకటించిన విధంగా కిసాన్ సమ్మాన్ నిధికి 60 వేల కోట్ల రూపాయలు కేటాయించి రైతుల ఖాతాలను ప్రతి సంవత్సరం 10వేల రూపాయలు రైతు పెట్టుబడికి జమ చేయనున్నారు.దేశంలోని 50 వేల పాఠశాలలో అటల్ టింకరింగ్ యోజన ద్వారా బ్రాడ్బండ్ సేవలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానుందని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామికవేత్తలకు రెండు కోట్ల వరకు ఋణ సదుపాయం ఏర్పాటు చేయనందని అన్నారు. స్టార్ట్ అప్ కంపెనీలకు 10 కోట్లుగా ఉన్న ఋణాలు 20 కోట్లకు పెంచడం జరిగిందన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎఫ్డీ లపై వచ్చే ఆదాయానికి టాక్స్ 50 వేల నుండి లక్ష రూపాయల వరకు పెంచడం జరిగిందని అరవింద్‌చారి, అశోక్‌గౌడ్‌లు వివరించారు. .గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాలు భారతదేశం ప్రగతిని సూచిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు చెన్నయ్య, శ్యామల మల్లేష్,, ప్రవీణ్ గౌడ్, హేమంత్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పులతడకగా కులగణన సర్వే నివేదిక

**★ బీసీలకు అన్యాయం చేసే దిశగా కాంగ్రెస్ కుట్ర**

**★ బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్**



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 05) : తప్పులతడకగా కులగణన సర్వే నివేదిక ఉందని రాజకీయ, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు అన్యాయం చేసే దిశగా రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు పన్నుతోందని బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు చీరాల రమేష్ మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ.. 2011 గణాంకాల ప్రకారం తెలంగాణ జనాభా 3.50 కోట్లు ఉండగా , 14 ఏళ్ల తర్వాత చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో 3.54 కోట్లు చూపిం చారన్నారు. కేవలం నాలుగు లక్షలు మాత్రమే బీసీలు పెరిగినట్లుగా చూపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సర్వేలో 46.25 శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. ఈడబ్ల్యుఎస్ ప్రకారం 10 శాతం కాపాడుకునే కుట్రలో భాగంగా సర్వే రిపోర్టును బయటపెట్టారని పేర్కొన్నారు. 2014లో 7 శాతం ఉన్న ఓసీ జనాభాను ప్రస్తుతం 15.79శాతం పెంచి చూపించారన్నారు. సర్వే తప్పుల తడుక ప్రభుత్వం డొల్లతనానికి నిదర్శనమన్నారు. బీసీలను పూర్తిగా అణగదొక్కే కుట్ర జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ పూర్తిగా గందరగోళం చేసే దిశగా ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్‌పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# యాదవ సంఘం మండల కమిటీ ఎన్నిక



కొడంగల్, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): యాదవ సంఘం మండల నూతన కమిటీని బుధవారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో జిల్లా అధ్యక్షుడు జింకల యాదయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ర్యాలపేట మోహన్‌రావు యాదవ్, అధ్యక్షుడిగా బత్తుల నర్సిములు యాదవ్, ఉపాధ్యక్షులుగా మొగులప్ప యాదవ్, గొల్ల ఆంజనేయులు యాదవ్, గొల్ల వెంకట్రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నర్సిములు యాదవ్, కార్యదర్శులుగా గొల్ల మోహన్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, గొల్ల చందు యాదవ్, అంజిలయ్య యాదవ్, గౌరవ సభ్యులుగా గొల్ల ష్ణ, వెంకటప్ప, సత్యనారాయణ, బుగ్గప్ప, శేఖర్, మహేశ్, సలహాదారులుగా కృష్ణ యాదవ్, ఆశప్ప యాదవ్, డాక్టర్ రవీందర్ యాదవ్, బత్తుల మల్లయ్య యాదవ్, నారాయణ యాదవ్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షుడు పుర్ర రాఘవేందర్ యాదవ్, గోపాల్ యాదవ్, రఘు యాదవ్, దాసప్ప యాదవ్, పకీరప్ప యాదవ్, మోహన్‌రావు యాదవ్, కృష్ణయ్య యాదవ్, నారాయణరావు యాదవ్, అల్లాపూరం నర్సిములు యాదవ్, యాదగిరి పటేల్, నర్సిములు యాదవ్, రామకృష్ణ యాదవ్, మన్నె బస్వరాజ్ యాదవ్, వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కోటయ్య (కోటి) మృతి

## పలువురి సంతాపం



నల్గొండ రూరల్, మేజర్‌న్యూస్ : సూర్య దినపత్రికలో టౌన్ రిపోర్టర్‌గా పనిచేసిన నిమ్మల కోటయ్య (కోటి) మంగళవారం రాత్రి నల్గొండలోని ఐకాన్ ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న 9వ వార్డు వెంకటరమణ కాలనీలో మధ్యాహ్నం వరకు పార్థివ దేహాన్ని ఉంచారు. పలువురు జర్నలిస్టులు, పలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోటయ్య అంతక్రియలు పీఏ పల్లి మండలం మేడారం గ్రామంలో నిర్వహించారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని కలిసిన పడమటి సోమారం గ్రామస్థులు



బీబీనగర్, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం మండలంలోని పడమటిసోమారం గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 22నుండి 24వరకు జరుగు శ్రీ లింగబసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గురించి చర్చించారు.బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణం





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల పరిధిలోని జైకేసారం గ్రామం నందు గల శ్రీ ఉమామహేశ్వర శ్రీ మార్కండేయ దేవాలయం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో కళ్యాణకర్తలుగా చిరందాసు ధనంజయ భ్రమరాంబ, నోముల సత్యం సంతోష, తాటి అమర్ సుష్మ, గంజి మల్లికార్జున్ ఉమాలచే కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కడవేరి చంద్రశేఖర్, తాటి చంద్రమౌళి, తాటి చంద్రశేఖర్,తాటి కృష్ణయ్య, భోగ స్వామి, కిష్టయ్య తదితర నాయకులు ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

**- కార్మికుల హక్కులను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వం**

**- ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు**




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు ఆలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం నల్లగొండలోని ఏఐటియుసి జిల్లా కార్యాలయం జరిగిన ఏఐటియుసి జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలక వర్గాలు కార్పొరేట్ శక్తుల తొత్తుగా మారాయని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు - అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక -వర్గం సిద్ధం కావాలన్నారు. పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయని శ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. గతంలో కార్మిక చట్టాలు అత్యంత పదునుగా ఉండడంతో శ్రమకు తగిన రీతిలో కాకపోయినా కనీసం సగమైనా వేతనం లభించేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. పాలకులు ఆవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధాం కావాలని పిలుపునిచ్చారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుంతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మికులు మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటా లకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ఎస్ రెడ్డి పానం వెంకట్రావు సహాయ కార్యదర్శులు నూనె వెంకటేశ్వర్లు దోటి వెంకన్న, జి అంకారావు, కే.శిఖామనీ, రామలింగయ్య, బెల్లం శివయ్య ఈద యాదయ్య ఏ.మల్లయ్య, చలం శంకర్, జే.జంగయ్య, దేవయ్య లింగమయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో జరిగే జనగణనలో కుల గణన చేర్చాలి

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్**




కోదాడ, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా జనగణన చేపట్టి అందులో భాగంగా కులగణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కోదాడలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు జరిగిన ధర్నాకు హాజరై మాట్లాడారు.భారత రాజ్యాంగం ఈ దేశంలోని ప్రజలందరికీ జాతి, కుల, వర్గ,లింగ వివక్ష లేకుండా సమానత్వాన్ని సమాన అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చిందని, కేంద్రంలో రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను పెరగకుండా ఎన్నటికీ అభివృద్ధి సాధ్యం కాదు అని అందుకని సామాజిక న్యాయం,సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాలలో సంపద అంతా వికేంద్రీకరణ జరగాలని, అందుకు ముఖ్యంగా ఈ దేశంలో జంతు గణలతో పాటు అన్నింటికీ లెక్కలు ఉన్నాయని, కానీ సగానికి పైగా ఉన్న బీసీ కుల గణన లెక్కలు తీయమంటే కేంద్రం కుంటి సాకులు చూపిస్తోందని, సాంకేతిక లోపాలు వస్తాయని చెబుతుందని ఏకాభిప్రాయం కావాలని ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతోందని కానీ అది నిజం కాదని దేశ జన గణనలో బీసీ కులగణనను చేసి వారికి విద్య, ఉపాధి రంగాల్లో మేమంతో మాకు అంత వాటాకల్పించాలని, ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాల కింద తెలంగాణలో 52% బీసీలు ఉండగా పది సంవత్సరాల తర్వాత నేడు అది 46 శాతానికి తగ్గిందని ప్రభుత్వ లెక్కలు చెప్పడం అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, బీసీ నాయకులు ఉపతల శ్రీనివాస్, గౌరీ నాయుడు, టి.శ్రీనివాస్, లక్ష్మణ్, తిరుపయ్య, వెంకటేష్, కొండలు, పి.కనకయ్య, మహేష్, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎంటీఎస్ నూతన రైలుకు 650 కోట్లు బడ్జెట్



భువనగిరి, మేజర్‌న్యూస్ : బడ్జెట్ కేటాయింపుల్లో ఘట్కేసర్ నుండి యాదాద్రి ఎంఎంటీఎస్ రైలుకు 650 కోట్లు కేటాయించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గా పతి లక్ష్మి నారాయణ(డి ఎల్ ఎన్), మాజీ జిల్లా కార్యదర్శి పంచద్దుల బలరాం మాట్లాడుతూ 2025, 26 కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఘట్కేసర్ నుండి యాదాద్రి భువనగిరి ఎంఎంటిఎస్ రైలుకు 650 కు కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి వైజయంతి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, జనగాం నరసింహ చారి, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, కొల్లోజు సతీష్, యాట వెంకట్, కానుకుంట్ల రమేష్, దాసరి స్వామి, కటికామోజు ఉషా కిరణ్, కొలిచేలిమ మల్లికార్జున్, వాస నర్సింగ్, గాయపాక పృథ్వీ, తిరుమలేష్, కానుకుర్తి నవీన్, అజయ్, రమేష్, పెంటబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.